# ఇద్దరు* రెండు



వాళ్ళిద్దరమ్మాయిలు. ఇద్దరికీ చెరో రెండేసి జడలు. వేషభాషల్లోనూ, చేష్టల్లోనూ ఒకరి నొకరు ముమ్మూర్తులా అనుకరిస్తుంటారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేరు. ఒకే క్లాసు, ఒకే డివిజన్‌లో, ఒకే బెంచీమీద ఇద్దరూ కూర్చునివుంటారు. కలిసి క్లాసులకొస్తారు. తిరిగి కలిసే వెడతారు. ఒకరంటే మరొకరికి విపరీతమైన అభిమానం. ఒక అమ్మాయికి ఎక్కడేనా, ఎప్పుడేనా, ఏదైనా ఇన్‌సల్ట్ గాని, ఇక్కట్టు గాని సంభవించిందే, అకస్మాత్తుగా, అమాంతంగా మరో అమ్మాయి తన సఖి విరోధిమీద విరుచుకుని పడిపోతుంది. అంత గాఢమైత్రి వాళ్ళిద్దరిమధ్యా అల్లుకుంది.

అంతే! ఇద్దరిమధ్యా ఏదో చిన్న తగాదా వచ్చిపడింది! మాటలాడుకోవడం మానేశారు. నువ్వెంతంటే నువ్వెంత అనుకున్నారు.

## కొంపెల్ల శివసుబ్రహ్మణ్యం

[illegible] అందుకే వీరిద్దరి వియోగం ఆశ్చర్యం కలిగించింది. ఇప్పుడు ఇద్దరూ కలిసిరారు. కలిసి వెళ్ళరు. ఒకరంటే మరొకరికి పడదు. ఏ ఒక్కరికైనా ఇన్‌సల్ట్ గాని ఇక్కట్టు గాని తటస్థిస్తే మరో అమ్మాయి పిలవని పేరంటమైనా విరోధిదగ్గరకు వెళ్ళి తగినంత ప్రోత్సాహాన్ని కలిగిస్తూంటుంది. ఒకరిని మరొక రెవరైనా అవమానపరిస్తే ఇంకో అమ్మాయి పరమానందపడుతుంది. ఆ అమ్మాయినిగురించి ఈ అమ్మాయి, ఈ అమ్మాయినిగూర్చి ఆ అమ్మాయి లేక ఆడిపోసుకోవడం పరిపాటయింది.

మొదటి రెండు జడ లమ్మాయి పేరు స్వాహాదేవి. బ్రాహ్మణకంలో... అందులోనూ నియోగికుటుంబంలో పుట్టింది. సుమారు పద్దెనిమిది సంవత్సరా లుంటాయి. ముద్దుగా ముద్దొస్తున్నట్లు మురిపించే రెండు సన్నని జడలు. ఆ జంటజడల కొనలకు కొంచెం పైగా రంగురిబ్బనులు. వయస్సుకు తగిన అవయవనిర్మాణం. కొద్దిగా కోలగలిగిన ముక్కు. చిలిపికళ్లు కొకటయినా మొత్తానికి సీరియస్‌గా చూసే నయనాలు. దొండపండుకు డూప్లికేట్‌లా పెదవులు, ఎడమ చేతికి వాచీ. [illegible]

వంకలుతిరిగిన శిరోజాలు. ముఖంమీద అక్కడక్కడ స్ఫోటకం మచ్చలు (అదైనా క్లోజప్‌లో). సుమారు అయిదడుగుల పొడవుంటుంది.

ఇక రెండవ రెండుజడ లమ్మాయి పేరు లీలాజ్యోతి... సుమారు ఇరవై సంవత్సరా లుంటాయి. కొద్దిగా [illegible] అనొచ్చు! వేషభాషల్లోనూ. [illegible], ఆకారాలలోనూ మొదటి రెండుజడ లమ్మాయిని ఇమిటేట్ చేస్తుంది. మొదటి రెండుజడ లమ్మాయి జడలకూ, రెండవ రెండుజడలమ్మాయి జడలకూ వ్యత్యాసం కనిపిస్తుంది. జడ కొసలదగ్గర కాక మధ్యలో రిబ్బను ఉంచుకుంది. రిబ్బను క్రిందిజడ కుచ్చుగా వదిలేస్తుంది. శిరోజాలు వంకడంకోసం ప్రయత్నాలు చేస్తూంటుంది. కుడిచేతికి వాచ్.

అసలు ఇద్దరిమధ్యా ఏంగొడవలొచ్చాయో ఏ మాటపట్టింపులొచ్చాయో ఎవరికీ తెలియదు. పట్నంలో ఇంత ప్రఖ్యాతిగాంచిన జంట విడిపోయిందని తెలియగానే విద్యార్థి(నీ) లోకం తల్లడిల్లిపోయింది. ఉపాధ్యాయ(నీ) బృందం చాలా విచారించింది. ఎవరివల్ల, ఎందుకోసం వీళ్ళిద్దరికి విరోధం ప్రాప్తమయిందో వాళ్లలో ఏ ఒక్కరూ చెప్పటంలేదు. స్వాహాదేవి లేనప్పుడు లీలాజ్యోతి, లీలాజ్యోతి లేనప్పుడు స్వాహాదేవి తమతమ స్నేహితురాళ్ళతో తన తప్పేం లేనట్లు, ఎదుటి అమ్మాయిదే తప్పని వాదించడం మామూలైంది. అట్లాగా అని విద్యార్థినీ సోదరీమణులు గంగిరెద్దుల్లా తలలూపేవారు. నిజానికి తమ స్నేహం చిరకాలం నిలవలసినదేనని, కాని ఆ అమ్మాయి (ఒకరినొకరు) ఆ గౌరవం వుంచుకోలేదని, ఆ అమ్మాయి వంశమే అపలింటనీ, ఆ వంశం అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు నాశనమైపోతాయని... ఇంకా ఏవేవో ఎన్నో చెప్పి... చివరమాటగా తాను చాలా మర్యాదస్తురాలినని తెల్పి... ప్రత్యేకంగా పనిగట్టుకుని వెళ్ళి మరీ చెప్పి వస్తున్నారు ఇద్దరు రెండు జడలమ్మాయిలూను.

# జడల అమ్మాయిలు

ఇలా ఒకమ్మాయిమీద మరో అమ్మాయి కయ్యానికి కాలుదువ్వుతున్న శుభముహూర్తంలో హెడ్‌మిస్ట్రెస్ పిక్‌నిక్ పార్టీ ఏర్పాటు చేసింది. దానికి నాయకురాలిగా లీలాజ్యోతిని నియమించింది ఆవిడ. ఇది స్వాహాదేవి కంట్లో కారం కొట్టినట్లయింది. రెండవ రెండు జడలమ్మాయిని నాయకురాలిని చేయడం మొదటి రెండు జడలమ్మాయికి కళ్ళల్లో కారాలు గుచ్చినట్లయింది. తానుండగా హెడ్‌మిస్ట్రెస్ లీలాజ్యోతిని లీడర్‌గా నియమించడంలో ఏదో నిగూఢరహస్యం దాగివుందని తన చెలికత్తెలందరికీ బొట్టు పెట్టి మరీ చెప్పవచ్చింది ఈ దారుణావమానాన్ని మొదటి రెండు జడలమ్మాయి భరించలేక తాను పిక్‌నిక్ పార్టీకి రాలేననేసింది.

లాభంలేదు! రాక తప్పదన్నారు పార్టీ సభ్యురాండ్రు. తానిప్పుడు పిక్‌నిక్ పార్టీకి రాకపోతే వచ్చే నెలలో స్కూల్ ప్యూపిల్ లీడర్ ఎన్నికలలో గెలవడం అసంభవం అని హెచ్చరించారు పార్టీ పెద్దలు. ఏమైనాసరే తాను వెళ్ళి తన సమర్థత, శక్తి, ఎదుటి విరోధి అసమర్థత, అశక్తి నిరూపించి తీరాలని నిశ్చయం చేసింది మొదటి రెండు జడలమ్మాయి ఎసెంబ్లీ సభ్యురాండ్ర సంఘం.

ఆదివారం ఉదయమే ఏడవకుండా (7 గం॥ కాకుండా) స్కూలు కాంపౌండులో సమావేశమయ్యారు విద్యార్థినీసమాజమంతా. ఇంతలో హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి కోదండమ్మగారు రిక్షామీద నెమ్మదిగా దిగింది. విద్యార్థినీ బృందం రెండు పార్టీల సభ్యురాళ్ళు విడివిడిగా ఆమె కెదురేగి స్వాగతమిచ్చారు.

"జ్యోతీ! పిల్లలూ, ఇతర సరుకులూ సిద్ధంగా ఉన్నాయా!" అంది హెడ్‌మిస్ట్రెస్ తన స్థూలకాయాన్ని సవరించుకుంటూ.

"ఉన్నాయి మేడమ్! అన్నీ తెచ్చాం!" అంది లీలాజ్యోతి అనే రెండుజడలమ్మాయి.

"సరే! ముందు వాళ్ళని ఫాలిన్ చేసి అటెండెన్సు తీసుకుని రా! నేను మేడమీద వుంటాను!" అని ఆజ్ఞలు జారీచేసి హెడ్‌మిస్ట్రెస్ ఫాన్ చేత్తో పుచ్చుకుని వెళ్ళిపోయింది.

రెండవ రెండు జడలమ్మాయి కళ్ళు గర్వంతో మెరిసాయి. మొదటి రెండు జడలమ్మాయి వైపు 'ఆఫ్టర్ ఆల్ నీవెంత! చూడు నా గొప్పదనం!' అన్నట్లు చూసింది. మొదటి రెండు జడలమ్మాయి ఒంటిమీద జెర్రులూ, తేళ్ళూ పాకినట్లయింది.

"కమాన్ ఫాలిన్!" అని అరిచింది రెండవ రెండు జడలమ్మాయి.

మొదటి రెండుజడలమ్మాయి పార్టీ కదలకుండా తమధోరణిలో తామున్నారు.

రెండవ రెండుజడలమ్మాయి పార్టీ ఎంతో వినయంగా, విధేయపూర్వకంగా తమలీడర్ ఆజ్ఞ పాలించి గౌరవించారు.

"పార్టీ...ఫాలిన్!" అని తిరిగి ఆజ్ఞాపించింది రెండవ రెండుజడలమ్మాయి.

మొదటి రెండుజడలమ్మాయి స్కూలు మేడవైపు దృష్టి సారించింది.

హెడ్‌మిస్ట్రెస్ మేడవరండాలో నిలుచుండి తమవైపు చూస్తోంది.

"రండర్రా!" అని లేచి నిలబడింది మొదటి రెండు జడలమ్మాయి.

ఆమె పార్టీ లేచి నిలుచుంది.

ఏమయితేనేం మొదటి రెండు జడలమ్మాయి పార్టీ, రెండవ రెండు జడలమ్మాయి పార్టీ ప్రక్కగా నిలబడక తప్పలేదు.

"పార్టీ ఎటెన్షన్!" అంది తాను ఆ పొజిషన్లోకి వస్తూ లీడర్.

పార్టీ అంతా...కొంతమందికి ఇష్టంలేక పోయినా...హెడ్‌మిస్ట్రెస్‌తో మాటలు పడాలని ఆజ్ఞ శిరసావహించక తప్పలేదు.

"గివ్ యువర్ అటెండెన్స్! సుభాషిణీ తాయి...!"

"యస్ మేడమ్"

"లక్ష్మీకుమారి చినగంటం...!"

"హియర్ మేడమ్"

"స్వాహాదేవి బొడ్డపా...టీ!" అంది రెండవ రెండు జడలమ్మాయి వెటకారంగా మూతితిప్పుకుని అటెండెన్స్ తీసుకొంటూ.

మొదటి రెండుజడలమ్మాయి ముఖం కందగడ్డలా తయారయింది. ఆవేశం అవధులు దాటింది. కోపంతో కళ్ళు ఎఱ్ఱబడ్డాయి. తనపార్టీవైపు సీరియస్‌గా చూసింది. పాపం! తనపార్టీ సభ్యురాళ్ళందరూ తమ లీడర్ నిస్సహాయస్థితికి సానుభూతి చూపు చూస్తున్నారు.

"స్వాహాదేవి...బొడ్డపాటి! అంది తిరిగి వెటకారంగా కోరగా చూస్తూ లీడర్.

"ప్రజంటు!" అని ముక్తసరిగా నిక్కచ్చిగా జవాబిచ్చింది మొదటి రెండుజడలమ్మాయి.

అమ్మయ్య! అదేసమయం అనుకుంది రెండవ రెండు జడలమ్మాయి తన లీడర్ అధికారం చెలాయించడానికి...



## మీ నఖ చిత్రము!

మీ bust ఫొటో sidepose మాత్రము(కార్డు సైజు)పంపిన మీ నఖచిత్రము ఒకటి తయారు చేసి రు. 1-25 కు VPP గా పంపబడును. (వి పి ఛార్జి అదనం) ఒక చక్కటి సీనరీ నఖ చిత్రం Free గా పొందగోరువారు 45 NP M. O. చేయండి. C. Sampathkumar. Nail Artist, Madras-16.

## ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి
### గుంటూరు-1.

ఈ కాలేజి మహిళాశాఖ జూన్1నుండి గుంటూరు రైలుపేటలో వినహాముల వారి వీధిలో వెంకట్రావుగారి మేడలో ప్రారంభింపబడును. హాస్టలు, లేబరేటరీలు కలవు.

చతుర్వేదులమల్లిఖార్జున రావు
ప్రిన్సిపాల్.

మెట్టూరు

మల్లులు

లాంగ్ క్లాత్

మెట్టూరు మల్లులు
శ్రేష్ఠమైన మల్లులు

తయారించువారు
మెట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మేనేజింగ్ ఏజంట్లు
డబ్ల్యు. ఎ. బియర్డ్ సెల్ & కంపెనీ
(ప్రైవేటు) లిమిటెడ్, మద్రాసు-1

# ఇద్దరు రెండుజడల అమ్మాయిలు

ఆటెండెన్స్ పేర్లు పిలవడం అకస్మాత్తుగా ఆగిపోయింది.

"స్వాహా! ఫొరాట్!" అంది అక్కసుగా రెండవ రెండు జడలమ్మాయి.

"అనవసరం!" అంది లైనులోనే వుండి మొదటి రెండుజడలమ్మాయి.

"ఏం! అందరూ 'ప్రజెంట్ మేడమ్!' అని అంటూంటే నువ్వు 'ప్రజెంట్' అని పొడి అక్షరాలు పలుకుతావేం?" అంది లీడరీ తాను లీడర్ నని గుర్తుచేస్తూ.

"నువ్వేం మా టీచర్ వి కాదు నీకు గౌరవ మివ్వడానికి!" టకీమని జవాబిచ్చింది మొదటి రెండు జడలమ్మాయి.

"అటెండెన్స్ తీసుకొనే ప్రతిలీడర్ కూ గౌరవం ఇవ్వాలని తెలీదూ?"

"ఆ అటెండెన్స్ తీసుకొనే లీడర్ కి గౌరవం అంటూ ఏకొంచైనా వుంటే అలాగే ఇవ్వొచ్చు!" అంది రూల్సు తనకి కూడా తెలుసునన్నట్లుగా మొదటి రెండు జడలమ్మాయి. ఈ జవాబు తమ లీడర్ ధైర్యంగా ఇచ్చినందుకు అభినందిస్తూ, ఎదుటి శత్రువుకు కలిగిన అవమానానికి వెటకారంగా పగలబడినవ్వింది మొదటి రెండు జడలమ్మాయిపార్టీ.

దానితో రెండవ రెండుజడలమ్మాయి ఆత్మాభిమానం దెబ్బతిని, తలకొట్టేసినంతపనయింది. వెంటనే హెడ్ మిస్ట్రెస్ దగ్గరకు బయలుదేరింది. విద్యార్థినీబృందమంతా ఆశ్చర్యంగా తమలీడర్లకి అక్షలూ, జవాబులూ వింటున్నారు.

అయిదు నిమిషాలు నిశ్శబ్దం......

రెండవ రెండుజడలమ్మాయి తిన్నగావెళ్లి హెడ్ మిస్ట్రెస్ ని కలుసుకుంది. కళ్ళలో గిర్రున తిరుగుతున్న దుఃఖాశ్రువులను రుమాలుకు బలిచేస...

'నన్ను ఇన్ సల్ట్ చేస్తున్నారు మేడమ్!" అంది. బాధతో రెండవ రెండుజడలమ్మాయి.

"ఆ! ఎవరూ! ఇలా రమ్మను!" అంది సీరియస్ గా ఫ్లాస్క్ మూతతీసి కాఫీని డిష్ లో పోసుకుంటూ హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి కోదండమ్మ...

"స్వాహా మేడమ్! రమ్మంటే రానంది!"

"ఆ! అలాగా! పద నేను వస్తున్నా!" అంటూ డిష్ లో కాఫీ రెండు గుటకల్లో ఖాళీచేసి రెండవ రెండుజడలమ్మాయితో విద్యార్థినీబృందం దగ్గరకు బయలుదేరింది. శ్రీమతి కోదండమ్మ.

మొదటిరెండు జడలమ్మాయి పార్టీ గజగజలాడిపోతోంది ఏం జరుగుతుందో తమ నాయకురాలి కనిపాపం..

రెండవ రెండు జడలమ్మాయి పార్టీ... తమలీడర్ హెడ్ మిస్ట్రెస్ ని తీసుకువస్తున్నందుకు ఎగిరి గంతులు వేస్తోంది.

"ఏయ్ స్వాహా! ఎందుకు అలా మీ లీడర్ ని ఇన్ సల్ట్ చేస్తున్నావట"! అంది స్కూలు కాంపౌండులోని విద్యార్థినీ బృందం దగ్గరగావచ్చి హెడ్ మిస్ట్రెస్.

"అమ్మగారూ"! అంది కంఠంలోని వణుకు కనచుకుంటూ మొదటి రెండు జడలమ్మాయి హెడ్ మిస్ట్రెస్ ప్రశ్నార్థకంగా చూసింది.

"లీడర్ ని గౌరవించాలని తెలుసండీ" నా తప్పేంలేదు మేడమ్! నాపేరు పిలుస్తూన్నప్పుడు వెటకారంగా మూతితిప్పుతుంది మా లీడరు మేడమ్! కావలసివస్తే సుశీలను, గీతను అడగండి"! అంది మొదటి రెండు జడలమ్మాయి.

"వెరీ ఫూలిష్!" అని కొంచెం ఆగి తమాయించుకుంది హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి కోదండమ్మ.

మొత్తానికి బృందం బయలుదేరింది. తిన్నగా గంటన్నర నడిచి ధనికేశ్వరం ఆనకట్ట చేరారు. ఆనకట్ట ప్రక్కగావున్న గార్డెన్ లోకి దారితీసింది హెడ్ మిస్ట్రెస్. ఆమె అడుగుజాడల్లో విద్యార్థినీమణులు గార్డెన్ ప్రవేశించారు.

హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి కోదండమ్మ విద్యార్థినీ ముఠాల్ని వేరువేరు శాఖలకు మంత్రిత్వ ప్రమాణా చేయించింది.

"స్వాహా! నువ్వూ, గీతా. లక్ష్మీకుమారి వెళ్ళి వంటవిషయం చూడండి! మీకు కావలసిన పాత్రసామగ్రిని తీసుకోండి! అప్పుడే తొమ్మిదయింది! గంటన్నరలో వంట పూర్తి చేయాలి! సేమియాపాయసం ఒకటీ పిండివంటు! అదిచాలు! మధ్యాహ్నం టిఫిన్ మరొకటి చేసుకోవచ్చు! మీరువెళ్ళి మీ పనులు చూసుకోండి!

"అలాగే మేడమ్"! శిరసావహించింది మొదటి రెండు జడలమ్మాయి.

"చూడు సుశీలా! నువ్వూ శారదావెళ్ళి దగ్గరోని ఎవరింట్లోనుండైనా రెండు పెద్ద చాప్పలు కాని, బిందెలుకాని అడిగిపట్టావాలి! తిరిగి మధ్యాహ్నం ఇచ్చేద్దాం! వెళ్ళి అడగండి!" అంది హెడ్ మిస్ట్రెస్.

సుశీలా, శారదా తోటదాటి బయలుదేరారు బిందాన్వేషణకోసం.

"సుభాషిణీ! నువ్వూ, రంగమణీ ఇద్దరూ బిందెలురాగానే నీళ్లు తెచ్చి స్వాహాకు అందించండి! జాగ్రత్త! చూసుకుని మరీ నీరు తెండి!"

"అలాగేనండి"! తలలాడించేరు సుభాషిణీ, రంగనాయకులు.

"మీకు తాగేందుకు సోడాలూ నే కూర్చుని ఆడుకోండి! కేరమ్స్ రెండు బోర్డులు తెచ్చాం! గొడవలు పెట్టుకోక ఆడుకోండి! పేకాట కూడా ఆడేవాళ్ళుంటే ఆడుకోండి! వెళ్ళండి! అని హెడ్ మిస్ట్రెస్ విద్యార్థినులను వేర్వేరు పనులకు కేటాయించి తానువెళ్ళి తనకోసం ప్రత్యేకంగా నిర్మించిన గుడారం చేరింది. ఆవిడకు సమీపంలో రెండవ రెండు జడలమ్మాయి వినయంగా చేతులు కట్టుకుని నిలబడింది.

'జ్యోతీ! ప్లేయింగ్ కార్డ్సు ఆడటం నీకు వచ్చు"!

"వచ్చు మేడమ్! ఆడదామంటారా"!

"నా హేండ్ బేగ్ లో వున్నాయి. పట్రా! కాసేపు ఆడదాం"!

రెండవ రెండు జడలమ్మాయి పేక తెచ్చింది. కాసేపు...... అంటే సుమారు రెండు గంటలు ఇద్దరూ పేకాడేరు.

"మూడు జ్యోతీ! పదకొండయింది! వంటప్రయత్నం ఎంతవరకూ వచ్చిందో చూసిరా"! అంది హెడ్ మిస్ట్రెస్ పేక ముక్కలు బాక్సులో పెడుతూ.

రెండవ రెండు జడలమ్మాయి విద్యార్థినీ సమాజ కార్యక్రమాన్ని అజమాయిషీ చేయడానికి బయలుదేరింది. ముందు వంటెంతవరకూ వచ్చిందో ఏమో!

ఎలాగైతేనేం వంటలక్కల దగ్గరగా వెళ్ళింది. అక్కడ మొదటి రెండుజడల మ్మాయి నాలుగైదు ఇటుకలు చేర్చి పొయ్యి తయారుచేసి దానిమీద ఎసరు పెట్టింది. అన్నం ఉడుకుతున్నట్టుగా శబ్దం వస్తోంది. మొదటి రెండు జడలమ్మాయి పుల్లల్ని సరిచేస్తూ ఎగసనదోయలేక బాధపడుతోంది. పచ్చికట్టెలు మండనంటున్నాయి. పొగ విరీతంగా వస్తోంది. లక్ష్మీకుమారి పొగతో బాధపడలేక రుమాలుతో ముక్కు నీరు తుడుచుకుంటోంది.

"ఏం వంటయిందా!" అంది ఎగటి శ్రుతువుల పపలించేలా రెండవ రెండు జడలమ్మాయి. మొదటి రెండు జడలమ్మాయి చురచురా చూసింది. ఆమె మాపు మానీ లక్ష్మీకుమారి మౌనం దాల్చింది.

"అవలేదు!" సీరియస్ గా జవాబిచ్చింది మొదటి రెండుజడలమ్మాయి.

"ఇంకా ఎంతసేపు! పదకొండు దాటింది! ఇంతసేపు ఏ ఆటలాడుతున్నారు?"

"పేకాట!"

రెండవ రెండుజడలమ్మాయి ముఖం కందిపోయింది. అవమానంతో కృంగిపోయింది. తన పార్టీ సభ్యురాలు గీత అక్కడలేదు తనను వెనకేసుకొచ్చేందుకు. వంటకోసం కేటాయించిన ముగ్గురిలోనూ ఇద్దరు, శత్రువులు. ఒకరు మిత్రులు. కాని ఆ మిత్రులు కూడా తను అసహాయ స్థితిలో వున్నప్పుడు ఆదుకోవానికైనా అక్కడ లేదు.

"గీతేది?"

"అలా గార్డెన్ లోకి వెళ్ళింది రాణీ! ఉద్యానవనం పానం చేయడానికి!" అంది లక్ష్మీకుమారి పొయ్యిమీది వంటకం గరిటతో కలుపుతూ.

"శారదా, సుశీలా బిందెలు తెచ్చారా"!

'లేదు! ఇంకా రెండు కాగులు గా నెమ్మదిగా తమపనులు చూసుకుని తెస్తారు"! అంది వెటకారంగా లక్ష్మీకుమారి.

ఇంక అక్కడ వుండడానికి రెండవ రెండు జడలమ్మాయికి మనస్కరించలేదు. మొదటి రెండు జడలమ్మాయి తీరిగ్గా కూర్చుని ఆంధ్రపత్రిక చదువుతోంది. ఆ అమ్మాయి ప్రక్కగా అప్పుడే తయారుచేసిన బంగాళాదుంపలకూర, పప్పు, మామిడికాయపచ్చడి, సాంబారు ఘుమ ఘుమ లాడుతున్నాయి.

రెండవ రెండుజడలమ్మాయి వెనుదిరిగింది, వెళ్ళి తన స్నేహితురాళ్ళను పరామర్శించి గద్దామని అడుగు వేయబోయి ఆగిపోయింది...

దూరంనుండి సుశీలా, శారదా ఒగర్చుకుంటూ కంగారుగా తనవైపు పరుగెత్తుతూ వస్తున్నారు. దగ్గరకు వచ్చేశారు.

"ఏమిటంత ఒగర్చుకుంటూ వచ్చారు?" అంది శాంతంగా రెండవ రెండు జడలమ్మాయి,

"జ్యోతీ!" అంటూ ఇద్దరూ అలాగే క్రింద కూర్చుని భయంగా చుట్టూ చూస్తున్నారు.

"అసలేం జరిగిందీ? ఎందుకంతకంగారు!"

అయిదు నిమిషాల్లో సుశీల తేరుకుంది.

"జ్యోతీ! నీ లీడర్ షిప్పుకి, నీ పిక్ నిక్ పార్టీకి చెరో దండం! మేం పోతామింక!"

"అసలేమయిందో చెప్పరేం?" ఆత్రంగా అడిగింది మొదటి రెండు జడలమ్మాయి

"ఏం చెప్పమంటావే! వన్నా. సుశీ నా ఎవరో నా అడిగి బిందెలు తెస్తున్నాంగా! ఊళ్ళో ఎవరెవరిదో ఇవ్వనన్నారు. నేనూ సుశీలా ఇద్దరం కొంచెం దూరం వెళ్ళేసరికి ఒక మేడ కనిపించింది. గేటు దాటి లోపలి అరుగుదగ్గరనుండి 'ఏమండీ' అని కేక వేశాం! లోపలినుండి ఒక ఇరవై రెండేళ్ళ కుర్రాడు "ఎవరు కావాలి?" అన్నాడు. మేం ఇలా బిందెల విషయం చెప్పేం, వాడు ఒక నిమిషం ఆలోచించేడు. మనల్ని గురించి అడిగిన తరువాత అతను "మేడ మీద వున్నాయి! చాలా వున్నాయి! మాకు అవసరంలేక వాటి నలాగే వుంచేసేం! పదిపన్నెండున్నాయి. మీకు కావలసినన్ని తీసుకొని తిరిగి సాయంత్రం ఇచ్చేయండి! అన్నాడు.

మేం సరే అని అతను చూపించినట్లు మేడమీదికి వెళ్ళి నాలుగైదు గదులమధ్యనున్న హాల్లోకి చేరేం. అక్కడ ఇంకో పాతికేళ్ళ కుర్రాడున్నాడు. అక్కడ బిందెలూ లేవూ ఏమీ లేవు. మా ఇద్దరికీ భయం వేసింది: వెళ్ళిపోతాం అని వెనక్కి తిరగబోయాం.

అంతే! ఇద్దరుకుర్రాళ్ళూ మా చేతులని గట్టిగా పట్టుకున్నారు...... మేం పెనుగులాడేం...ఎలాగైతేనేం బయటపడి ప్రాణ మానాలు దక్కించుకుని ఇలా వచ్చేం! నీ పిక్ నిక్ కూ నీకూ ఓ నమస్కారం మేం పోతాం!" అంది కళ్ళనీరు తుడుచుకుంటూ శారద.

రెండవ రెండు జడలమ్మాయి ఒళ్ళు దహించుకుపోతోంది,

"పదండి! ఈ సంగతి హెడ్ మిస్ట్రెస్ గారితో చెప్పి వాళ్ళ సంగతం కనుక్కుందాం"

"వద్దు జ్యోతీ! అయిందేదో అయిపోయింది బుద్ధి వచ్చింది! అనవసరంగా హెడ్ మిస్ట్రెస్ దగ్గరకు వెళ్ళకు! ఎవ్వరికీ చెప్పకు! నలుగురిలోనూ అల్లరయిపోతాం" అని ప్రతిమాలింది సుశీల.

"సరే పదండి! మిగతా వాళ్ళందరూ ఏం చేస్తున్నారో చూద్దాం! అంది రెండవ రెండు జడలమ్మాయి. ముగ్గురూ బయలుదేరారు.

దారిలో కాలువ ప్రక్కగా వున్న పెద్ద చింతకాయ చెట్ల నీడలో శకుంతల, [illegible] కూర్చుని సంగీత సాధన చేస్తున్నారు.

రెండవ రెండు జడలమ్మాయి వారి వైపు చూసింది

వాళ్ళు ఆమె వైపు చూసేరు...

మూసి కిలకిలమని వికలిగా నవ్వేరు...

లీడర్ అవస్థ చూసి...తమ పార్టీ కాదని.

సుశీల, శారదా, సంగీత మాధుర్య కోకిల లిద్దరి మీంగద్దా మున్నంతగా నోరు తెరిచారు.

"పోనిద్దూ! అజ్ఞానం!" అంటూ రెండవ

---

**వచ్చిన కారణం !**

తిరుమల దేవస్థానం వద్దకు వచ్చిన ఓ ఆసామి ఒక సత్రములో ఒక గది తీసికొనేందుకు మేనేజరు దగ్గరకు వచ్చాడు. డబ్బు చెల్లించిన పిదప రిజిష్టరులోని ఒక్కొక్క విషయాన్ని పూర్తిచేస్తూ ఒక 'కాలం'లో వున్న 'వచ్చిన కారణం' అన్న విషయాన్ని చూచి తెల్లబోయి పకపక నవ్వసాగాడు. అది మేనేజరు చూసి తనకూ అర్థమైనట్లు అతనితో శ్రుతి కలిపాడు.

— ఇ. కామేశ్వరరావు,
(జాలాపుట్).

# ఇద్దరు రెండు జడల అమ్మాయిలు

రెండు జడలమ్మాయి తన స్నేహితురాళ్ళిద్దర్నీ శాంతిపరిచి అర ఫర్లాంగు దూరంలోని మర్రిచెట్టు దగ్గరకు బయలుదేరారు.

కొద్దిదూరంలోనే ఆగిపోయారు...

మర్రిచెట్టు క్రింద తోటి విద్యార్థినులు ఘర్షణ పడుతున్నారు.

కళ్యాణీ, వెంకటవరలక్ష్మి ఒకళ్ళ జడ నొకరు పుచ్చుకుని కలియబడ్డారు...

మిగతా అమ్మాయిలు రెండు చీలికలుగా తయారయ్యారు...

మీది తప్పంటే మీదే తప్పంటూ తిట్టుకుంటున్నారు.

తిట్టుకుంటూ దెబ్బలాడుకుంటున్నారు...

నలుగురైదుగురు శాంతియుతుల్లా మిగతా వాళ్ళ కయ్యంతో తమకేం సంబంధం లేనట్టుగా కారమ్స్ ఆడుకొంటున్నారు.

క్షణక్షణానికీ రంగం విపరీత రూపం దాలుస్తోంది. ఘర్షణ, కొట్లాటా మితిమీరిపోతోంది. రెండవ రెండు జడలమ్మాయి బాణంలా అక్కడకు దూసుకుపోయింది.

"ఏమిటి లక్ష్మీ! ఎందుకీ కొట్లాట"! అడిగింది న్యాయదేవతలా రెండవ రెండు జడలమ్మాయి.

"నీ కనవసరం!" అంది ఉక్రోషంతో చీదుకొంటూ కళ్యాణి.

"నిన్ను కాదు నే అడుగుతా"! సీరియస్ గా అంది రెండవ రెండు జడలమ్మాయి.

"చూడు జ్యోతీ! మనం బయలుదేరిన దగ్గరనుండి చూస్తున్నా దీని వ్యవహారం! మధ్యలో వార్నింగ్ కూడా ఇచ్చేను! నేను కనుక వదిలిపోయింది! ఆ మాటలు నువ్వు వింటే దీని తల పగలకొట్టేదానివి!" అంది పవిటతో ముఖం తుడుచుకుంటూ వెంకటవరలక్ష్మి.

"షటప్!" అరిచింది కళ్యాణి.

"యూ షటప్"! ప్రతిధ్వనించింది. వెంకటవరలక్ష్మి కంఠం.

"అసలేమిటి సంగతి లక్ష్మీ"! అడిగింది లీడరుగారి మంత్రిణి సుశీల.

"చెప్తున్నాను. మొన్నట మా ఇంటి ప్రక్కనున్న ఇంజనీరింగ్ కాలేజీలో చదివే స్టూడెంట్ ఒక లవ్ లెటరు పుస్తకంలో పెట్టి పంపాడట. మీరిద్దరూ పిక్చర్ కి కలిసి వెళ్తూంటారట. అతనితో తగవులాడ్డారట." అని ఆపై అక్కసుగా కళ్యాణి ముఖం లోకి చూసింది వెంకటవరలక్ష్మి.

రెండవ రెండుజడలమ్మాయి హృదయంలో ఏదో పిడుగు పడినట్లయింది. కాలి క్రింద భూమి తిన్నగా పాతాళానికి కృంగిపోతున్నట్టుగా తోచింది. కళ్ళు బైర్లు కమ్మాయి!... మాటాడలేక కళ్లనీరు ఉబుకొస్తుంది. తన పార్టీ లీడరు...అలా కంట తడిపెట్టుకోవటం వెంకటవరలక్ష్మి, సుశీల, శారదా చూడలేకపోయారు.

"ఏం పాపం! వాళ్ళ నాయకురాలికేం తెలియదు! అమాయకత్వం! సంగనాచిలా నటిస్తుంది! అంతే! ఎవరికి తెలియదని! మేటనీకని ఇంటిలో చెప్పి బి. ఎ. చదువుతున్న రాజాతో సరిగ్గా తోటల్లో ఖులాసాగా తిరిగి సాయంత్రం సరాసరి పిక్చరునుండి వచ్చినట్లు ఇంటికి పోతుంది! పైగా ఎదురుగుండా మనుషులున్నారనే చింతైనా లేకుండా ఎక్కడపడితే అక్కడ ఇద్దరూ కేరింతాలూ, కేకలూనూ! అంది ఈర్ష్యగా చూస్తూ సుశీల.

రెండవ రెండుజడలమ్మాయి మాట్లాడే స్థితిలో లేదు...

"నయమేగా! నీ స్వాహాలా నలుగురెరుగకుండా సిగ్గూ బిడియం లేకుండా ఇంకా జ్యోతి తిరగటంలేదుగా"! అంది సుభాషిణి ఆటలీడరు కొంచెం నయమే నన్నట్లుగా. ఇంతలో దూరంనుండి ఏదో అలజడి వచ్చినట్లు సీత పరుగెత్తుకొంటూ వచ్చింది. అందరిదృష్టీ సీతమీద పడింది...

"రాఘవా! ఇలారావే! అంది అతి రహస్యం చెప్తున్నట్లు సీత.

రాఘవకుమారి సీత ననుసరించింది...

"మన స్వాహాను రక్షించుకోవాలి! అలా ప్రక్క గార్డెన్లోకి వెళ్ళింది కాసేపు రెస్టు తీసుకుందామన్నట్లుగా! అక్కడ రంగు రంగుల పువ్వులు చాలా అందంగా వున్నాయి! మనస్వాహాకు అవి కోయకూడదని తెలియదు! అవి తుంచి తలలో పెట్టుకుంది! ఇదెలా పసిగట్టాడో తోటమాలి... పట్టుకున్నాడు. పట్టుకుని అక్కడే నిలబెట్టేశాడు! క్షమించమని ఎంతగా ఏడ్చినా వాడు వదలటంలేదు! రా! మనం వెళ్ళి ఎలాగైనా స్వాహాను విడిపించుకురావాలి"! అంది సీత.

"పద"! అంటూ బయలుదేరింది ప్రభుభక్తిపరాయణురాలు రాఘవకుమారి సీతతో. వాళ్ళిద్దరూ అంతగా సీక్రెట్ గా మాట్లాడుకుని వెంటనే వెళ్ళిపోవటం అక్కడి నారీమణులకు ఆశ్చర్యాన్ని కలిగించింది....

ఇంతలో దూరంనుండి హెడ్మిస్ట్రెస్ పిలుపు వినిపించింది.

రెండవ రెండు జడలమ్మాయి తేరుకుంది..

హెడ్మిస్ట్రెస్ దగ్గరగా వచ్చి అందర్నీ తేరిపార చూసింది....

రణరంగపు గొడవ తగ్గింది....

'వంటయిందా జ్యోతీ' ప్రశ్నించింది! వెళ్ళి చూడు! అంది హెడ్మిస్ట్రెస్.

విద్యార్థినీ సమాజం లేచి నిలబడ్డారు గౌరవార్థంగా...

జ్యోతి వంటకాలు తయారయ్యే ప్రాంతానికి బయలుదేరింది ఇష్టంలేకపోయినా.

"మీరంతా భోజనం చేసిన తరువాత గావెంట్ (వడారం) దగ్గరకురండి! లైట్ మ్యూజిక్, వాయిద్యసంగీతం. శాస్త్రీయ సంగీతంలో పోటీలుంటాయి. ఆతరువాత మధ్యాహ్నం టిఫిన్ జ్యోతి. మేరీ తయారు చేస్తారు! సరా! ఆరుగంటలకి మన ప్రయాణం! ఇదీ కార్యక్రమం! వింటున్నారా!" అంది హెడ్మిస్ట్రెస్ శ్రీమతి కోదండమ్మ కళ్ళజోడు సవరించుకుంటూ అందరూ తలలూపారు తెలిసిందన్నట్టుగా...

అయిదు నిమిషాల్లో రెండవ రెండుజడ లమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.

'ఏమిటయింది?" హెడ్మిస్ట్రెస్ అడిగింది

"అన్నం బాగా ఉడకి పెంకి పోయింది. పొయ్యి ఆరిపోయింది మేడమ్! కూరలూ, పప్పుడని కుక్కలూ, కాకులూ తింటున్నాయ్!" అంది రెండుజడలమ్మాయి

"స్వాహావాళ్ళూ ఏమయ్యారు! కోపంతో అరిచింది హెడ్మిస్ట్రెస్ "మామూలే! అక్కడెవరూ లేరు"! అంది రెండవ రెండు జడలమ్మాయి. విద్యార్థినుల ముఖాలు వెలవెల బోతున్నాయ్! మొదటి రెండు జడలమ్మాయిని తిడుతూ, తమ దురదృష్టాన్ని నిందించుకుంటూ ఆవురావురు మంటున్నారు. "పదండి" అనివంటప్రదేశానికి నడిచింది హెడ్మిస్ట్రెస్ మిగతా వారందరూ అనుసరించారు.

అక్కడి దృశ్యం చూసేసరికి అందరికీ కళ్ళనీరు వచ్చింది. ఈ సమూహాన్ని చూచి కాకులు పైకెగిరిపోయాయి. కుక్కలు ప్రక్కకు తప్పుకున్నాయి. మిగిలినది ఖాళీ పాత్రలు. దూరంనుండి నెమ్మదిగా...ఖులాసాగా కబుర్లు చెప్పుకుంటూ వస్తున్న మొదటి రెండు జడలమ్మాయి. సీత, రాఘవకుమారి కనిపించారు. ఎలాగైతే నేం తోటమాలికి నాలుగు రూపాయలు చెల్లించి, నాలుగు తిట్లు ప్రసాదాలందుకుని, లెంపలేసుకుని, తప్పు క్షమించ చేసుకుని వస్తున్నారు ముగ్గురూనూ, వంటపాత్రల దగ్గర హెడ్మిస్ట్రెస్ నూ, మిగతా సోదరీమణుల్నీ చూసి కంగారుగా పరుగెత్తుకొచ్చారు... మొదటి రెండు జడలమ్మాయి నిలువునా నీరయిపోయింది... దీనంగా క్షమించమన్నట్లు హెడ్మిస్ట్రెస్ ముఖంలోకి చూసింది...

"ఇదేనా నువ్వు చేస్త! నిన్నింం చెయ్య మన్నానా! ఏం చేసేవ! అంది కోపంతో కళ్ళెర్రచేసి శ్రీమతి కోదండమ్మ.

మొదటి రెండుజడలమ్మాయి మౌనం దాల్చింది.

సరే! పదండి! పిక్నిక్ పార్టీ ఏమిటో ఈ ముఖాలికి! మీకేంలెండి! అసలు నాకు బుద్ధి లేకపోయింది! లేకపోతే ఇటువంటి వాళ్ళతో పిక్నిక్ పార్టీ ఏమిటి! పదండి"! అంది లెంపలేసుకొన్నంత పనిచేసి హెడ్మిస్ట్రెస్.

రెండవ రెండు జడలమ్మాయికి మతి చలించింది... మొదటి రెండు జడలమ్మాయి మతి మించి విలపించింది... వీళ్ళిద్దరి మధ్యా నలిగిన విద్యార్థినులకు ఉపవాసం గతిపట్టింది★